





# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం

09 ఏప్రిల్ 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## లెబనాన్‌పై భీకర దాడులు

**112 మందికి పైగా దుర్మరణం**

**700 మందికి గాయాలు**

**10 నిమిషాలు...100 లక్ష్యాలు!**

**బీరూట్‌పై ఇజ్రాయెల్ బాంబులు**

**ఇరాన్‌పైనా భారీగా దాడుల వర్షం**

**ప్రతి దాడులతో విరుచుకుపడ్డ ఇరాన్**

అవీవ్: తాజా కాల్పుల విరమణ ఒప్పందం లెబనాన్‌కు వర్తించబోదన్న ఇజ్రాయెల్ అన్నంత పనీ చేసింది. బుధవారం మధ్యాహ్నం ఆ దేశంపై భారీ స్థాయిలో విరుచుకుపడింది. ఎలాంటి హెచ్చరికలూ లేకుండానే రాజధాని బీరూట్‌పై కేవలం 10 నిమిషాల వ్యవధిలోనే ఏకంగా 100కు పైగా లక్ష్యాలపై క్షిపణులు, బాంబుల వర్షం కురిపించింది. అత్యంత జనసమ్మర్ధంతో కూడిన ప్రాంతాలనే లక్ష్యంగా చేసుకుంది! దాంతో పలు పౌర, వాణిజ్య ప్రాంతాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. నివాస స్థలాలు, అపార్ట్‌మెంట్లు కుప్పకూలాయి. ఈ దాడులకు ఏకంగా 112 మందికి పైగా బలైనట్టు లెబనాన్ ఆరోగ్య శాఖ పేర్కొంది. 700 మందికి పైగా గాయపడ్డట్టు వెల్లడించింది. వారందరినీ హుటాహుటిన ఆస్పత్రులకు తరలించారు. ఈ నేపథ్యంలో ప్రాణనష్టం భారీగా పెరగవచ్చని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అల్ మజారా ప్రాంతంలో దగ్ధమైన వాహనాల్లో కాలి బుగ్గిగా మారిన మృతదేహాలను వెలికితీసినట్టు

మిగతా 2లో



## ఎట్టకేలకు శాంతి!

యురేనియంను స్వాధీనం చేసుకుంటాం: ట్రంప్

లెబనాన్‌పై ఇజ్రాయెల్, ఇరాన్ నడుమ పీటముడి?

ఆ దేశంపై దాడులు ఆపేది లేదన్న ఇజ్రాయెల్

అలాగైతే చర్చల నుంచి తప్పుకుంటాం: ఇరాన్

2లో

## ఖర్చుగా కాదు భాగస్వామ్యంగా చూడండి

- సత్ఫలితాలు ఇచ్చేలా సీఎస్ఆర్ నిధులు
- నిధులు వినియోగించే రంగాలను మీరే ఎంచుకోండి
- పిల్లలకు నాణ్యమైన విద్య అందరి బాధ్యత
- కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి



కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద సమాజాభివృద్ధికి చేసేది ఖర్చులా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ప్రభుత్వం విద్య, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని.. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. అయితే కంపెనీలు సీఎస్ఆర్ కింద చేస్తున్న వ్యయం వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. ప్రభుత్వంతో

మిగతా 2లో



## బయటకు వెళ్లిపొండి


**రసాభాసగా మారిన ఈసీటీఎంసీ భేటీ**

**గొడవపడిన టీఎంసీ ఎంపీలపై సీఈసీ ఆగ్రహం**

న్యూఢిల్లీ: ఎన్నికల ప్రక్రియపై దృష్టిసారించాల్సిన ఎలక్షన్ కమిషన్ రాష్ట్ర అధికారులు బీజేపీ నేతలతో అంటకాగుతున్నారంటూ తృణమూల్‌కాంగ్రెస్ చేసిన ఆరోపణలతో ఆ పార్టీ నేతలు, ప్రధాన ఎన్నికల కమిషన్ సభ్యుల మధ్య జరిగిన సమావేశం కొన్ని నిమిషాల్లోనే


మిగతా 2లో

## గ్యాస్ సరఫరాలో నిరంతర పర్యవేక్షణ



- పదేపదే తప్పులు చేసే ఏజెన్సీలను ఉపేక్షించం
- అధికారులతో సమీక్షలో మంత్రి నాదెండల మనోహర్

2లో



## హరీశ్‌రావు, కేటీఆర్.. తాటాకు చప్పుళ్లకు బెదరం

మీడియా సమావేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి ఫైర్

నాదర్‌గుల్ భూములను రిజిస్ట్రేషన్ చేసింది? మ్యుటేషన్ చేసింది మీరేగా..

ఆ 3 కంపెనీల్లో నా కుటుంబసభ్యులు ఎవరు భాగస్వాములుగా ఉన్నా చాలెంజ్



## 77 లక్షల మందికి ప్రయోజనం

**అందులో సర్వీసు ఇనాం, హౌసింగ్ స్కీంకు సంబంధించినవి 2.75 లక్షల ఎకరాలు**

- 75 లక్షల ఇళ్లు/పట్టాలకు రిజిస్ట్రేషన్
- వాటిపై పేదలకు శాశ్వత హక్కులు
- నేడు బాపట్ల జిల్లాలో సీఎం ప్రకటన!
- ఫ్రీహోల్డ్ చేసిన భూములకూ విముక్తి
- మొత్తంగా 9.25 లక్షల ఎకరాలు విడుదల
- ముఖ్యమంత్రి సమీక్షలో కీలక నిర్ణయం

అమరావతి: రాష్ట్రంలో భూ యజమానులకు, పేద కుటుంబాలకు భరోసా కల్పిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. రెవెన్యూ శాఖపై జరిపిన సమీక్షలో సుమారు 75 లక్షల మందికి ప్రయోజనం చేకూరేలా పలు నిర్ణయాలు తీసుకున్నారు. భూములు విముక్తి నుంచి

మిగతా 2లో

## అస్సాం, కేరళలో నేడే పోలింగ్

**పుదుచ్చేరిలో కూడా**

**అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసిన ఈసీ**

**మే 4న కౌంటింగ్, ఫలితాల వెల్లడి**

అస్సాం, కేరళల్లో అసెంబ్లీ ఎన్నికల పోరు తుది దశకు చేరుకుంది. రెండు రాష్ట్రాల్లోనూ గురువారం ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కూడా వాటితో పాటే జరగనుంది. పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా జరిగేలా చూసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే పకడ్బందీగా

మిగతా 2లో



## మునుగోడు నియోజకవర్గంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల, గ్రామ కమిటీలను నిర్వహిస్తాం.

**- తెలంగాణ, బీసీ ఉద్యమకారులు, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసేవారు ముందుకు రావాలి.!**

**- తెలంగాణ రాజ్యాధికార పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి సికీలమెట్ల సతీష్ నాయి**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

మునుగోడు నియోజకవర్గంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న సూచనల మేరకు మునుగోడు నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులను నియమించేందుకు ముందుకొస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి సికీలమెట్ల సతీష్ నాయి వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించిన వారు ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలనుకునేవారు తెలంగాణ రాజ్యాధికార పార్టీ బాధ్యతలు తీసుకునేందుకు ముందుకు రావాలని తెలిపారు. ఈ నెలలో మునుగోడు నియోజకవర్గ స్థాయిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ బృందం పర్యటిస్తుందని తెలిపారు. తీన్మార్ మల్లన్న సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసేవారు మమ్మల్ని సంప్రదించండి

**సికిలమెట్ల సతీష్ నాయి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టి ఆర్ పి)**

**సంప్రదించవలసిన నెంబర్ 9391033206 - 8520081206**

## గ్యాస్ సరఫరాలో నిరంతర పర్యవేక్షణ

అమరావతి,గ్యాస్ సిలిండర్ సరఫరాలో నిరంతర పర్యవేక్షణ, క్షేత్రస్థాయి పరిశీలన అవసరమని ఉన్నతాధికారులకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గ్యాస్ బుకింగ్, సిలిండర్ల సరఫరా తదితర అంశాలపై బుధవారం రాజధాని అమరావతిలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు, జిల్లాల జాయింట్ కలెక్టర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి నాదెండ్ల మనోహర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. పదే పదే తప్పులు చేసే ఏజెన్సీలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. బ్యాక్ ల్యాగ్స్‌ను ఈ వారంలోపు పూర్తి చేయాలని సూచించారు. ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు తెలుసుకోండంటూ అధికారులకు తెలిపారు. అలాగే కాల్ సెంటర్, ప్రసార మాధ్యమాల్లో వచ్చే సమస్యలపై సైతం దృష్టి సారించాలని వారికి వివరించారు. ఇక రబీ సీజన్‌లో రైతుల ఇబ్బందులకు తావు లేకుండా చూడాలన్నారు. కీలక సమయంలో యంత్రాంగం అంతా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. మార్చి రెండో వారంలో పశ్చిమాసియా యుద్ధ పరిణామాల కారణంగా ప్రజల్లో నెలకున్న ఆందోళనల నేపథ్యంలో జరిగిన అధిక గ్యాస్ బుకింగ్స్ బ్యాక్ ల్యాగ్స్ క్రమంగా తగ్గుతున్నాయని.. ఇది మంచి పరిణామం అని చెప్పారు. దీన్ని కొనసాగించేలా.. ఈ వారంలో బ్యాక్ ల్యాగ్స్ అన్ని పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలని వారిని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. ప్రసార మాధ్యమాల్లో వచ్చే సమస్యలను గమనిస్తూ, వాటిని పరిష్కరించే ఏర్పాట్లు చేయాలని వారిని కోరారు. ఃూష్ట్ర వినియోగదారుల కేంద్రం 1965 కాల్ సెంటర్‌కు వచ్చే సమస్యలపైనా దృష్టి సారించాలన్నారు. ప్రతిరోజూ సమస్యలను పరిశీలన చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. పదే పదే తప్పులు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు సరైన సమయంలో గ్యాస్ డెలివరీ జరగాలన్నారు. ప్రజలను ఇబ్బందులు పెడుతూ వారికి చెందాల్సిన గ్యాస్ సిలిండర్‌ను పక్కదారి పట్టించే ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. దేపదే తప్పులు చేసే వారిపై, ప్రజల నుంచి అధికంగా ఫిర్యాదులు అందుతున్న ఏజెన్సీలపై దృష్టి సారించాలని ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వారికి స్పష్టం చేశారు. ఏజెన్సీలను మొదట హెచ్చరించండి.. అప్పటికీ దారిలోకి రాకపోతే మాత్రం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తే మాత్రం చర్యలు తప్పవనే సందేశం ప్రజల్లో?కి వెళ్లాలన్నారు. వచ్చిన బుకింగ్‌లు ఎప్పటికప్పుడు పూర్తి చేసేలా ఏజెన్సీలతో జాయింట్ కలెక్టర్లు నిత్యం సమీక్ష చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ డెలివరీ విషయంలో ఆల్యసంగా జరుగుతున్నట్లు కనిపిస్తోందన్నారు. దీన్ని అదిగమించేలా గ్రామీణ ప్రాంతంలోని ఏజెన్సీల వారితో సమన్వయం చేసుకోవాలన్నారు.

## బయటకు వెళ్లిపొండి

రసాభాసగా మారి అర్ధంతరంగా ముగిసింది. తర్వాత అటు ఈసీ, ఇటు టీఎంసీ నేతలు పరస్పర ఆరోపణలు గుప్పించుకున్నారు. సమావేశంలో వాగ్వాదం జరగడానికి మీరే కారణమని రెండు వర్గాలూ వాదించుకున్నాయి. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం ఈ వాగ్వాదానికి వేదికగా మారింది. బీజేపీ ముఖ్యులతో ఎన్నికల అధికారులకు సత్సంబంధాలు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)లో లోపాలను ఎత్తిచూపుతూ తృణమూల్ చీఫ్, పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాసిన పలు లేఖలను టీఎంసీ ప్రతినిధి బృందం ఈసీకి అందజేసింది. భేటీ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు డెరెక్ ఒబ్రియాన్, సాగరికా ఘోష్, ఎంపీలు సాకేత్ గోఖలే, మేనకా గురుస్వామిల ప్రతినిధి బృందం ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ సారథ్యంలోని ఎన్నికల సంఘానికి ఈ లేఖలను ఇచ్చారు. ఈ సందర్భంగా బెంగాల్‌లోని నందిగ్రామ్‌లో స్థానిక బీజేపీ నేతతో చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌కు ఉన్న అనుబంధం సహా ఆరు ఘటనల సాక్ష్యాధారాలతో టీఎంసీ నేతలు అందించారు. ఎస్ఐఆర్ పేరిట లక్షలాది నిజమైన ఓటర్ల పేర్లను జాబితాను నుంచి తొలగించారని టీఎంసీ నేతలు వాదించారు. మమత రాసిన 9 లేఖలను సీఈసీకి ఇచ్చారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎన్నికల అధికారులను రాష్ట్రం నుంచి బదిలీచేయాలని డిమాండ్‌చేశారు. భేటీ అర్ధంతరంగా ముగిశాక మీడియాతో ఒబ్రియాన్ మాట్లాడారు. "ఆరోపణలున్న అధికారుల సమక్షంలో పారదర్శకంగా ఎన్నికలు ఎలా జరుపుతారు? అని ప్రశ్నించాం. అందుకు సీఈసీ సమాధానం చెప్పాల్సిందిపోయి మీరంతా బయటకు

# తాజ్ పూర్ లో సరికొత్త ఆలోచనతో కమ్యూనిటీ ఇంకుడు గుంత ఏర్పాటు

**- భక్తుల మనోభావాలను కాపాడాలంటే ఆలయ పవిత్రతను కాపాడాలి -- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**

**- వినూత్న ఆలోచనలతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితాజ్ పూర్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలోని అతి పెద్ద సమస్య అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వాటర్ మన వాగులో కలిసి కాలుష్యం అవుతుంది.మనకు ఎంతో పవిత్ర మైన మన త్రిలింగేశ్వర స్వామి దేవాలయం కు వచ్చే నీరు అపవిత్రమై భక్తులు పుణ్యస్నానాలు చేయడానికి ఎంతో ఇబ్బంది కలుగుతుంది..అదేవిదంగా ఈ మురికి నీరు కలిసి దాని ప్రభావంతో ఇండ్లల్లోకి వచ్చే నీళ్లు కూడ అపరిశుభ్రంగా వస్తున్నాయి. ప్రధాన సమస్య అయిన ఈ డ్రైనేజీ సమస్య ను మన సర్పంచ్ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది..వెంటనే అధికారులు పరిశీలించి దాదాపు గ్రామ 70 %మురుగు నీరు కలిసే పాత ముస్లిం కాలనీ ముందు (పూసలి సత్తయ్య )ఇంటి దగ్గర కమ్యూనిటీ ఇంకుడు గుంత శాంక్షన్ చేయించుకురావడం జరిగింది...అందులో భాగంగా ఈ రోజు పనులు ప్రారంభించడం జరిగింది.. దీని ఫలితంగా భూగర్భ జలాలు పెరగడం తో పాటు మురుగు నీటిని శుద్ధి చేయడం జరుగుతుంది, వాగు నీరు కలుషితం కాకుండా ఉంటుంది.గ్రామ ప్రజలు చాలా ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న సమస్య పరిష్కారం కోసం అధికారులను ఒప్పించి శాంక్షన్ చేయించిన సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ గారికి మరియు పాలకవర్గానికి ధన్యవాదాల

ాదేవాలయాల సంరక్షణ, నిర్వహణ గ్రామపంచాయతీ బాధ్యత, అంకితభావంతో కృషి చేయాలి. ప్రతి గుడిలో దీపం వెలగాలి, ప్రతినిత్యం దేవుడికి నైవేద్యం పెట్టాలి, భక్తుల మనోభావాలను కాపాడాలంటే ఆలయ పవిత్రతను కాపాడాలని ఆ బాధ్యత భక్తులకే కాదు పాలకులకు కూడా ఉండాలని ఆలయ పవిత్రతను కాపాడే బాధ్యత మన గ్రామ ప్రజలుదని అన్నారు





బిఆర్ఎస్ జిల్లా నాయకులు, (ఆర్ ఎస్ కె) ఫౌండేషన్ అధినేత, కురుమ సంఘం అధ్యక్షులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

## లెబనాన్‌పై భీకర దాడులు

(మొదటి పేజీ తరువాయి)

ఫిబ్రవరి 28న యుద్ధం మొదలైన నాటినుంచీ లెబనాన్‌పై ఇదే అతి భారీ దాడి అని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది! దక్షిణ లెబనాన్‌తో పాటు తూర్పున బెక్కా లోయపైనా క్షిపణుల వర్షం కురిపించింది. ఈ దాడులపై మీడియా ప్రశ్నలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుండబద్దలు కొట్టినట్టుగా బదులిచ్చారు. "ఇజ్రాయెల్‌లెబనాన్ ఘర్షణకు ఇరాన్‌తో సంబంధం లేదు. కనుక కాల్పుల విరమణ ఒప్పందం లెబనాన్‌కు వర్తించబోదు"అని మరోసారి స్పష్టం చేశారు. దాడులను అనాగరిక చర్యగా లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ అభివర్ణించారు. తాము కేవలం క్షిపణి లాంచర్లు, కమాండ్ కేంద్రాలు, నిఘా వ్యవస్థలనే లక్ష్యంగా చేసుకున్నట్టు ఇజ్రాయెల్ సైన్యం చెప్పుకొచ్చింది. ఈ నేపథ్యంలో కాల్పులకు తెర దించేందుకు ఇజ్రాయెల్‌తో చర్చలకు సిద్ధమని లెబనాన్ ప్రకటించింది. గత 40 రోజుల దాడుల్లో లెబనాన్‌లో 1,530 మందికి పైగా మరణించారు. 10 లక్షల మందికి పైగా నిర్వాసితులయ్యారు. ఇరాన్‌పై కూడా దాడులు జరిగాయి. పేలుళ్లతో రాజధాని టెహ్రాన్ దద్దరిల్లిపోయింది. లావాన్ దీవిలోని చమురు క్షేత్రంపైనా ఇజ్రాయెల్ క్షిపణి దాడులకు దిగింది. ఇందుకు ప్రతీకారంగా ఇరాన్ కూడా గల్ఫ్ దేశాలపై పెద్ద ఎత్తున దాడులు కొనసాగించింది. భారీ సంఖ్యలో దూసుకొచ్చిన డ్రోన్లు, క్షిపణులను అడ్డుకున్నట్టు ఇజ్రాయెల్‌తో పాటు యూఏఈ, కువైట్, బహ్రెయిన్ తదితర దేశాలు వెల్లడించాయి. టెహ్రాన్: అంతర్జాతీయంగా చమురు సరఫరాలకు జీవనాడి అయిన హార్మూజ్ జలసంధి ఎట్టకేలకు తెరుచుకుందన్న ఆనందనం కొద్ది గంటల ముచ్చటగానే ముగిసింది. అమెరికాతో రెండు వారాల కాల్పుల విరమణ నేపథ్యంలో 40 రోజుల ప్రతిష్టంభన అనంతరం బుధవారం ఉదయమే హార్మూజ్‌ను ఇరాన్ తెరిచిన విషయం తెలిసిందే. ఆ వెంటనే కొన్ని నౌకలు దాని గుండా వెళ్లినట్టు వార్తలు కూడా వచ్చాయి. ఆ తర్వాత కాసేపటికే లెబనాన్‌పై




## 77 లక్షల మందికి ప్రయోజనం

(మొదటి పేజీ తరువాయి)

రిజిస్ట్రేషన్ల సరళీకరణ వరకు సీఎం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర రెవెన్యూ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా భూములు రీసర్వే పక్రియను వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. 2027 మార్చి నాటికి రీసర్వే 2.0 పూర్తి చేసి, 1.12 కోట్ల మంది పట్టా దారులకు కొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని అధికారులను ఆదేశించారు. దీని వల్ల భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. 1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను సెక్షన్ 22-ఎజాబితా నుంచి తొలగించాలని నిర్ణయించారు. ఇతర సర్వీస్ ఇనాంలలో ఉన్న మరో లక్ష ఎకరాల భూములకు కూడా విముక్తి కల్పించనున్నారు. ఈ పక్రియను చట్టబద్ధం చేసేందుకు ప్రత్యేకంగా ఒక కొత్త చట్టాన్ని తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. 2016 కంటే ముందు ప్రభుత్వ హౌసింగ్ స్కీం కింద పట్టాలు పొందిన పేదలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఇకపై ప్రతి ఇంటికి రిజిస్ట్రేషన్ చేయించుకునే సౌకర్యం కల్పించనున్నారు. దీని ద్వారా సదరు ఆస్తులకు అమ్ముకోవడానికి, వారసులకు గిఫ్ట్ డీడ్ రూపంలో ఇవ్వడానికి లబ్దిదారులకు పూర్తి హక్కులు లభిస్తాయి. ఫ్రీ హోల్డ్ కింద అర్హత కలిగిన 9.25లక్షల ఎకరాల భూములపై ఆయా యజమానులకు త్వరలోనే పూర్తి స్థాయి యాజమాన్య హక్కులు కల్పించనున్నట్లు సీఎం ప్రకటించారు.

## హరీశ్‌రావు, కేటీఆర్.. తాటాకు చప్పుళ్లకు బెదరం

హైదరాబాద్: 'హరీశ్‌రావు, కేటీఆర్...మీ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు. మీ స్వలాభం, స్వార్థం కోసం, పదేళ్ల కాలంలో సంపాదించిన అక్రమాస్తులను కాపాడుకోవడం కోసం కారు కూతలు కూస్తే మా ప్రభుత్వం భయపడదు. అడవి పంది బురదను తెచ్చి సింహానికి పూయాలని చూస్తే ఆ సింహం తిరగబడి బురదలోంచి లేవకుండా అడవి పందిని తొక్కి చూపిస్తుంది. పదేళ్లలో మీరు చేసిన అక్రమాల చిట్టా, భూ దందా వ్యవహారాలు, అన్నీ ఒక్కొక్కటిగా బయటకు తీసే సందర్భం త్వరలోనే వస్తుంది...' అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. తన తప్పు ఉంటే ముక్కు నేలకు రాస్తానని, ప్రధాన ప్రతిపక్షం దగ్గర ఏమేం ఉన్నాయో అన్నీ చెప్పాలని, వాటన్నింటిపై విచారణ జరిపేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు ఇటీవల తనను ఉద్దేశించి చేస్తున్న ఆరోపణలపై బుధవారం ఆయన

# ఎట్టకేలకు శాంతి!

ఇస్లామాబాద్: పశ్చిమాసియా కల్లోలానికి ఎట్టకేలకు తాత్కాలికంగా తెర పడింది. రెండు వారాల పాటు కాల్పుల విరమణకు అమెరికాఇజ్రాయెల్, ఇరాన్ అంగీకరించాయి. కనీవిని ఎరగని దాడులతో ఇరాన్‌ను సర్వనాశనం చేసేస్తానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన డెడ్‌లైన్ ముగిసేందుకు కేవలం 90 నిమిషాల ముందు ఈ మేరకు కీలక పరిణామం చోటుచేసుకుంది. దాంతో తాత్కాలికంగానైనా పెను ముప్పు తప్పిపోయి ప్రపంచమంతా ప్రశాంతంగా ఊపిరి పీల్చుకుంది. ఇరాన్ విజ్ఞప్తి మేరకు కాల్పుల విరమణకు అంగీకరిస్తున్నట్టు మంగళవారం రాత్రి (అమెరికా కాలమానం ప్రకారం) ట్రంప్ తన ట్రూత్‌సోషల్ మాధ్యంలో పోస్టు చేశారు. కాల్పుల విరమణను ఇరాన్ కూడా ధ్రువీకరించింది. ఇందుకు మద్దతు తెలుపుతూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ రెండు వారాల్లోగా యుద్ధానికి పూర్తిగా తెర దించేందుకు కృషి చేయాలని అమెరికా, ఇరాన్ నిర్ణయానికి వచ్చాయి. అందులో భాగంగా అమెరికా, ఇరాన్ ప్రతినిధులు శుక్ర, లేదా శనివారాల్లో పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో సమావేశం కానున్నారు. అమెరికా బృందానికి ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్‌కు విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ సారథ్యం వహిస్తారని సమాచారం. ఇరు బృందాలూ గురువారమే ఇస్లామాబాద్ చేరుకోనున్నట్టు చెబుతున్నారు. ఇరాన్ బృందం రాకను అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ధ్రువీకరించినట్టు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు. అయితే ఇరు వర్గాల పరస్పర విరుద్ధ ప్రకటనలతో కాల్పుల విరమణకు సంబంధించి తీవ్ర అయోమయం నెలకొంది. కాల్పుల విరమణ లెబనాన్‌కు కూడా వర్తిస్తుందని ఒప్పందంలో మధ్యవర్తిగా వ్యవహరించిన పాక్ ప్రధాని ప్రకటించగా, నెతన్యాహు మాత్రం దాన్ని ఖండించారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఆగబోవని కుండబద్దలు కొట్టారు. అనంతరం ట్రంప్ కూడా దీన్ని ధ్రువీకరించారు. హెజ్బొల్లా కారణంగా కాల్పుల విరమణ లెబనాన్‌కు వర్తించబోదని ఆయన చెప్పుకొచ్చారు. అలాగైతే విరమణ ఒప్పందం నుంచి బయటికి రావడమే గాక చర్చల నుంచే తప్పుకుంటామని ఇరాన్ హెచ్చరించింది! మరోవైపు, అసలు విరమణ ఒప్పందమే చాలా 'బలహీనంగా'ఉందంటూ వాన్స్ పెదవి విరిచారు! ఇంకోవైపు కాల్పుల విరమణ ప్రకటన తర్వాత కూడా ఇరాన్, లెబనాన్‌లపై ఇజ్రాయెల్ నిర్నిరోధంగా దాడులను కొనసాగించింది. దాంతో ఇరాన్ కూడా గల్ఫ్ దేశాలపై భారీగా దాడులకు దిగింది! ఈ నేపథ్యంలో రెండు వారాల కాల్పుల విరమణ ఏ మేరకు అమలవుతుందన్నది సందేహాస్పదంగా మారింది. దీనికి తోడు, ఇరాన్‌తో ద్వైపాక్షిక చర్చలకు సంబంధించి సంబంధించి ఇప్పటిదాకా తుది ప్రణాళిక అంటూ ఏమీ ఖరారు కాలేదని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ కోరోలినా లెవిట్ మీడియాకు స్పష్టం చేశారు! హార్మూజ్ జలసంధిని తక్షణం పూర్తిస్థాయిలో తెరవాలన్న షరతుపైనే కాల్పుల విరమణకు తాను అంగీకరించినట్టు ట్రంప్ వెల్లడించారు. ఇరాన్ 10 షరతులను తమ ముందుంచిందన్నారు. వాటిలో కొన్ని ఆచరణయోగ్యంగానే ఉన్నాయని అభిప్రాయపడ్డ ఆయన, ఆ తర్వాత మాట మార్చారు. ఇరాన్ షరతులు మోసపూరితంగా ఉన్నాయని ఆక్షేపించారు. అంతేగాక ఇరాన్ ఇకముందెప్పుడూ యురేనియం శుద్ధికి దిగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు.

# ఆటో కార్మికులకు 12 వేలు ఇస్తామని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఆటో కార్మికులకు మద్దతుగా ఈనెల 14న బి ఆర్ఎస్ నాయుడు మాధవరం నరసింహారావు ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరాహార దీక్ష పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**



ఎల్బీనగర్ 8 ఏప్రిల్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి వారిని మోసం చేసినందుకు నిరసనగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా యువజన విభాగం మాజీ అధ్యక్షులు మాధవరం నరసింహారావు ఆధ్వర్యంలో బి.యన్ రెడ్డి నగర్ చౌరస్తాలో ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. నిరసన కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ని బుధవారం ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆటో కార్మికులకు మద్దతుగా ఏప్రిల్ 14 న ఒకరోజు నిరాహార దీక్ష నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాధవరం నరసింహారావుని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అభినందించారు. ఈ నిరసన కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా ఆటో కార్మికులకు మద్దతుగా కార్మికులు, కర్షకులు సంపూర్ణ మద్దతు ప్రకటించి తమ హక్కుల సాధన కోసం పోరాటాలు చేయాలని, అందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి, హస్తినాపురం డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు సత్యం చారి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సామ బుచ్చిరెడ్డి, నాయకులు ముత్యంరావు, లిక్కి ఇంద్రా రెడ్డి, కావేటి రమేష్, పల్లం శ్రీను, రవీందర్ రెడ్డి,మేకలశ్రీకాంత్, శివ, వంశీ, అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా నారాయణ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**- గగనానికి ఎగిసిన నారాయణ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే -- కృషి ఫలితంగా విజయోత్సవం, ప్రధానోపాధ్యాయురాలు దివ్య ఆశాభావం**





శంకర్ పల్లి, వార్త మిర్రర్:-నారాయణ విద్యాసంస్థలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ విద్యా ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకున్న ఆనందాన్ని వ్యక్తం చేశారు.ప్రధానోపాధ్యాయురాలు దివ్య మాట్లాడుతూ "గ్రాడ్యుయేషన్ డే అనేది కఠిన శ్రమకు, విజయానికి ప్రతీక. విద్యార్థుల భవిష్యత్తు అద్భుతంగా ఉండాలి" అని అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పిల్లల విజయంపై హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి రంగయ్య ఋషి కృష్ణ తన తండ్రి చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకోవడంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వల్లి కుమార్, ఆర్ఎండీస్ స్వాతి, సంగీత, కోఆర్డినేటర్లు కనకరాజు, అనూష, ఆఫ్రిన్, డీన్స్ శ్రీకాంత్, కార్తీక్, ఉప ప్రధానోపాధ్యాయురాలు సనోవర్, భాగ్యలక్ష్మి, ఏవో రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

# చౌటుప్పల్ లో భారీ దొంగతనం కేసు ఛేదన

**-నిందితుడు అరెస్ట్, రూ. 9 లక్షలకు పైగా స్వాధీనం.**






వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 08

తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగను యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా వేటపాలెం కు చెందిన మిక్కిలి సామ్ రిచర్డ్ అలియాస్ వంశీకృష్ణ (43)ను అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 7 లక్షల నగదు, రూ 7.20 లక్షల విలువైన బంగారం ఆభరణాలు, విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని అనేక ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డట్లు పోలీసులు గుర్తించారు. చౌటుప్పల్ డిఎస్పి మధుసూదన్ రెడ్డి పోలీస్ స్టేషన్లో బుధవారం సాయంత్రం 4 గంటలకు విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గత ఫిబ్రవరి 21న చౌటుప్పల్ లోని కాటమయ్య కాలనీకి చెందిన లింగంపల్లి నరసింహ అనే వ్యక్తి ఇంటికి తాళం వేసి తన భార్యతో కలిసి హయత్‌నగర్‌లో చదువుతున్న తన కుమార్తెను చూడడానికి వెళ్లడం జరిగింది. అదే సమయంలో నిందితుడు ఇంట్లోకి చొరబడి దొంగతనానికి పాల్పడ్డాడు. నగదు ఆభరణాలు, ఎలక్ట్రిక్ వస్తువులను అపహరించాడు. ఇంటి యజమాని నరసింహ అదే రాత్రి ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి గడియ తీసి ఉంది. ఇంట్లో బీరువాలోని బట్టలన్నీ చిందరవందరగా పడి ఉండడం చూసి కంగారుపడ్డాడు. బీరువాలోని దాచిన డబ్బులు నగలు కనిపించకుండా పోయేసరికి బాధితుడు చౌటుప్పల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు చౌటుప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరా ఫుటేజీ ని విశ్లేషించిన పోలీసులు నిందితుడి ఆడవాళ్లు గుర్తించారు. చౌటుప్పల్ మండలం ధర్మాజీ గూడెం శివారులో బుధవారం అనుమానా స్పదంగా తిరుగుతుండడంతో నిందితుడిని గుర్తించి పోలీసులు అరెస్టు చేశారు. కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కు తరలించారు..



# ఘనంగా జన్మదిన వేడుకలు...


# పాల్గొన్న ముఖ్య అతిథులు నాయకులు...

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ డివిజన్ పరిధిలో నీ గుట్టల బేగంపేట్ లో గల్లీ కా గణేష్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఓరుగంటి రాజశేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు... ఈ కార్యక్రమంలో నాయకులు స్నేహితులు బంధుమిత్రులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# హైదరాబాద్‌లో తక్కువ ధరలో

# ఇల్లు కొనాలా? నగరంలో బెస్ట్ లొకేషన్లు ఇవే!

ఎఎఎవతీఋఘుఃః: హైదరాబాద్ చుట్టూ ఉన్న అవుటర్ రింగ్ రోడ్ (ాా==), పెరుగుతున్న రవాణా సౌకర్యాల వల్ల శివారు ప్రాంతాలు ఇప్పుడు నివాస యోగ్యంగా మారాయి. తక్కువ బడ్జెట్‌లో ఇల్లు వెతుకుతున్న వారికి ఈ ఐదు ప్రాంతాలు సరైన ఎంపిక. హైదరాబాద్ శివార్లలో ఇంకా.. హైదరాబాద్‌లో సొంత ఇల్లు ఉండాలనేది చాలా మంది కల. అయితే, ఐటీ రంగం విస్తరణ, మెట్రో కనెక్టివిటీ కారణంగా నగరంలో స్థిరాస్తి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ముఖ్యంగా వెస్ట్ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి,



# జస్ట్ 68 రోజులు.. బంగారం ధర

# రూ.40,000, వెండి ధర రూ.1.75 లక్షలు పతనం!

గత కొన్ని రోజులుగా మహిళలకు బంగారం, వెండి ధరలు ఉపశమనం కలిగిస్తున్నాయి. రికార్డు స్థాయిలో పరుగులు పెట్టిన బంగారం, వెండి ధరలకు బ్రేకులు పడి నేల చూపులు చూస్తున్నాయి. అంటే రికార్డు స్థాయిలో పెరిగిన ధరలు.. అదే రికార్డు స్థాయిలో దిగి వస్తున్నాయి..యునైటెడ్ స్టేట్స్ మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధం ఇప్పుడు ముగిసింది. అది తాత్కాలికం మాత్రమే. ఇది భారతదేశంపై మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. దీని ప్రభావం ఇప్పటికే బంగారం, వెండి ధరలలో కనిపిస్తోంది ఏప్రిల్ 8న రెండింటి ధరలు గణనీయంగా పెరిగాయి. అయితే గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు భారీ స్థాయిలో పతనం అవుతున్నాయి. 68 రోజుల్లో బంగారం ధర రూ.40,000, వెండి ధర రూ.1.75 లక్షలు తగ్గింది. జనవరి 29న వీజశలో బంగారం ధర రూ.1.93 లక్షలకు చేరి చరిత్ర సృష్టించింది. అయితే మరుసటి రోజే బంగారం ధరలు తగ్గుతూ వస్తున్నాయి. సర్వకాలిక గరిష్ఠ స్థాయిని, నేటి ధరలను పోల్చి చూస్తే, 10 గ్రాముల బంగారం ఇప్పటికీ రూ.40,000 చౌకగా ఉంది. మరోవైపు, వెండి జనవరి 29న రూ.4.20 లక్షల గరిష్ఠ స్థాయికి చేరుకుంది. అంటే అప్పటి నుండి కిలోగ్రాము వెండి ధర రూ.1.75 లక్షలు చౌకైంది.



# జయ శ్రీనివాస్ కి దళిత రత్న అవార్డు ..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన బాబు జాగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జయ శ్రీనివాస్ గత పది సంవత్సరాలుగా చేస్తున్న సేవ కార్యక్రమాలను గుర్తించి ప్రభుత్వం అధికారికంగా దళిత రత్న అవార్డు ను తేదీ 08-04-2026 ఉదయం మంత్రి నివాసం లో అడ్లూరి లక్ష్మణ్ , మరియు ఎస్ సి ఆర్ పి ఎస్ అధ్యక్షులు సుదర్శన్ బాబు , ఉప అధ్యక్షులు రుద్రారం శంకర్ ల చేతులమిదిగా అవార్డును జయశ్రీనివాస్ అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో పలువురు ప్రముఖులు, ప్రజా సంఘాలు నాయకులు పాల్గొన్నారు.



# డిఈవో కె రాము ను ఘనంగా సన్మానించిన ఆర్.యు.పి.పి, హిందీ ఫోరం జిల్లా శాఖలు...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 8

జగిత్యాల జిల్లా కేంద్రంలో మౌంట్ కార్మెల్ స్కూల్ లో ఏప్రిల్ -1 నుండి జరుగుతున్న తెలుగు, హిందీ, గణిత సబ్జెక్టు ల పదవ తరగతి పరీక్షల మూల్యాంకనం ప్రశాంతంగా, పకడ్బందిగా బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి కె రాము రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేల్పుల స్వామి యాదవ్, ఎనగందుల రాజేంద్ర ప్రసాద్, జిల్లా హిందీ ఫోరం అధ్యక్షులు కస్తూరి శ్రీధర్ లు ఆర్.యు.పి.పి, హిందీ ఫోరంల పక్షాన ఘనంగా సన్మాంచి మిఠాయి తినిపించారు. రాష్ట్రం లో ఏ జిల్లాలో కూడా గత సంవత్సరం మూల్యాంకన రెమ్యూనరేషన్ ఇవ్వలేదని, కేవలం మన జగిత్యాల జిల్లాలో నే డిఈవో విడుదల చేసి జమచేయడం అభినందనీయని మిఠాయి తినిపించారు. విద్యార్థులకు కనీస సామర్థ్యాలు వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. స్పెషల్ అసిస్టెంట్ చాడ నీరజకు డీఈవో చేతుల మీదుగా పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ భగవద్గీత ప్రదానం చేసారు. ఈ కార్యక్రమం లో డిప్యూటి క్యాంప్ ఆఫీసర్ చంద్రకళ, ఎసిజిఈ నరేందర్, హిందీ ఎసివో అనిత, హిందీ సి.ఈ లు వసంతరావు, వంగపల్లి సంపత్, రవీందర్, రమణాచారీ, మహమూద్, సయీద్ పాషా, జ్యోతిరాణి, నీరజ, బండి సుధాకర్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# ఆలూరు లో పెద్దమ్మ తల్లికి ఘనంగా బోనాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 8జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఇంటికొక్క బోనం చొప్పున డప్పు చప్పుళ్ల నడుమ మహిళలు, యువకులు బోనాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా పెద్దమ్మ గుడికి తరలి వెళ్లారు. పెద్దమ్మ తల్లికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంఘ సభ్యులు, గ్రామ సర్పంచ్, కార్యవర్గం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గౌడ సంఘం ఆధ్వర్యంలో వెంకటయ్య కు ఆర్థిక సాయం అందజేత..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 08

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మాజీ ముస్తాదారి ఉప్మాగుల వెంకటయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురికావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గౌడ సంఘం ఆధ్వర్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం సంఘం తరపున రూ.10,000/- ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య గౌడ్,మాట్లాడుతూ తోటి గౌడ సోదరులు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం తమ బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోర్పునూరి వెంకటేష్ గౌడ్, నాయకులు బత్తుల లక్ష్మయ్య గౌడ్, చెవగొని వెంకటేష్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, తోర్పునూరి మల్లేష్ గౌడ్, ఉప్మాగుల శ్రీశైలం గౌడ్, పాలకుర్ల స్వామి గౌడ్, మారుపాకల సైదులు గౌడ్, తోర్పునూరి చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# చర్మమా.. క్షేమమా!

చలికాలం చర్మానికి గడ్డుకాలమే. వాతావరణంలో తేమశాతం తగ్గిపోవడంతో రకరకాల సమస్యలు వస్తాయి. అయితే, కొన్ని అపోహల వల్ల చాలామంది చర్మ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. వాటిని దూరం చేసుకుంటే చలికాలాన్ని గట్టెక్కినట్టే.

**ఈ కాలంలో సన్‌స్క్రీన్ లోషన్ అవసరం లేదు.**

పొరపాటు! అతినీలలోహిత కిరణాలు ఏడాది పొడవునా మన చర్మం మీద ప్రభావం చూపిస్తాయి. ఈ సీజన్‌లో ఆ తీవ్రత మరింత ఎక్కువ. కాబట్టి సున్నితమైన చర్మం ఉన్నవారు, బయటికి వెళ్లే టప్పుడు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవడం తప్పనిసరి!

**మన చర్మానికి వేడి నీటి స్నానం ఎంతో మేలు చేస్తుంది.**

తప్పు! వేడివేడి నీళ్లు చర్మం మీదున్న ఆ కాస్త తేమనూ హరిస్తాయి. కాబట్టి చలి కాలంలో, మరీ ముఖ్యంగా పొడిబారిపోయే చర్మం ఉన్నవారు గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే మంచిది. ఆపై మాయిశ్చరైజర్ రాయడం వల్ల తేమ నిలిచి ఉంటుంది.

**తగినన్ని నీళ్లు తాగితే చర్మం పొడిబారదు.**

కాదు! శీతకాలంలో దాహం వేయక పోయినా, తగినన్ని నీళ్లు తాగడం మంచిదే. కానీ నేరుగా చర్మాన్ని తాకే పొడిగాలులు, హీటర్ల నుంచి వచ్చే వేడి.. చర్మాన్ని పొడిబారుస్తాయి. ఈ సమయంలో మంచి మాయిశ్చరైజర్ చాలా అవసరం.

**పెట్రోలియం జెల్లీని మించిన మాయిశ్చరైజర్ లేదు.**

ఫ్ఫ్! చవకగా, తేలికగా దొరికే పెట్రోలియం జెల్లీ వల్ల ఉపయోగం లేకపోలేదు. అది చర్మంలోని తేమ ఆవిరై పోకుండా అడ్డుకుంటుంది. అంతకుమించి చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉండేందుకు.. అదనంగా తేమ దక్కేందుకు షియా బటర్ లాంటి పదార్థాలతో కూడిన మాయిశ్చరైజర్ వాడాలి.

**పెదాలు పగిలినప్పుడే లిప్ బామ్ వాడాలి.**

లేదు! చలి ఎక్కువగా ఉన్న సమయం నుంచే లిప్ బామ్ రాయడం మొదలుపెడితే, పెదాలు పగిలేంత సమస్య రానేరాదు. అప్పుడే అధరాలు.. పొడిగాలులను తట్టుకుని మృదువుగా, కాంతివంతంగా ఉంటాయి.

# అరబిక్ కాంతులు



ఇంటీరియర్ డిజైనింగ్ కొత్తపుంతలు తొక్కుతున్నది. రాజస్థానీ, ఎలిజబెత్ ఎరా, సంప్రదాయ.. ఇలా, అభిరుచిని బట్టి నచ్చిన గృహాలంకరణ పద్ధతిని ఎంచుకుంటున్నారు. తాజాగా, అరబ్ శైలి పట్ల చాలామంది ఆసక్తి చూపుతున్నారు. అందులోనూ దీపకాంతుల విషయంలో.. ఏరికోరి ఎంచుకుంటున్నారు. అరేబియన్ అలంకరణలో ఆర్భాటం ఉండదు. కానీ, తెలియని హుందాతనం తొంగిచూస్తుంది. కళాత్మకత కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. దీంతో ఇంటీరియర్ డిజైనర్లు దుబాయ్ నుంచి కూడా దిగుమతి చేసుకుంటున్నారు. సీలింగ్ ల్యాంప్‌లు, షాండిలియర్స్, టేబుల్ ల్యాంప్స్.. దేని అందం దానిదే. యాంటిక్ లాంతర్ల కోసమైతే ఎంతైనా వెచ్చించడానికి సిద్ధపడుతున్నారు.







# కొబ్బరితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు



**పచ్చి కొబ్బరి..! కొందరు ఈ పచ్చికొబ్బరిని చాలా ఇష్టంగా తింటారు. అల్పాహారాల్లో వేసుకునే చట్నీగా, తీపి వంటకంగా పచ్చికొబ్బరిని వినియోగిస్తుంటారు. అయితే కొంతమంది మాత్రం దగ్గు వస్తుందని, బరువు పెరుగుతామని, ఒంట్లో చెడు కొవ్వు పెరుగుతుందని భయంతో ఈ పచ్చి కొబ్బరిని దూరం పెడుతారు. మరె నిజంగానే పచ్చికొబ్బరితో ఆరోగ్య సమస్యలు వస్తాయా..? శరీరంలో చెడు కొవ్వు పేరుకపోతుందా..? అంటే.. ఆరోగ్య నిపుణులు కాదని చెబుతున్నారు. పైగా పచ్చి కొబ్బరిని తరచూ తగిన మోతాదులో తీసుకుంటే చాలా అనారోగ్య సమస్యలు దూరమవుతాయంటున్నారు. పచ్చి కొబ్బరి యాంటీ బయోటిక్‌గా పని చేస్తుందని చెబుతున్నారు.**

### రోగ నిరోధక శక్తి వృద్ధి

పచ్చి కొబ్బరిని తరచూ తింటూ ఉంటే శరీంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాంతో శరీరం వైరస్, బ్యాక్టీరియాలతో సమర్థంగా పోరాడుతుంది. ఇన్‌ఫెక్షన్‌ల బారినపడే ప్రమాదం తప్పుతుంది.

### మంచి కొలెస్ట్రాల్ పెంపు

పచ్చి కొబ్బరిని తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దాంతో రక్తంలో ఎలాంటి మలినాలు ఏర్పడవు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

### జీర్ణశక్తికి ఊతం

పచ్చి కొబ్బరిలో పీచు పదార్థం (ఫైబర్) ఎక్కువగా ఉంటుంది. కాబట్టి తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. దాంతో జీర్ణ సంబంధ సమస్యలు కూడా త్వరగా రావు. అలాగే మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది.

### మెదడు ఆరోగ్యం

తరచూ పచ్చి కొబ్బరి తినడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. చురుగ్గా పని చేస్తుంది. అల్జీమర్స్ లాంటి తీవ్రమైన మతిమరుపు సమస్యలు రాకుండా ఉంటాయి.

### పిల్లల ఎదుగుదలకు

ఎదిగే పిల్లలకు పచ్చి కొబ్బరి చాలా మేలు చేస్తుంది. పచ్చి కొబ్బరితో వారికి కావాల్సిన